
# దేవుడా! చట్టానికి కళ్ళియ్యి!

కుమారి ఎ.వి. శేషారత్నం



'యువరానర్ !'

డిఫెన్స్ లాయర్ గర్వంగా గొంతు సవరించుకున్నారు కోర్టునిండా కిట కిట లాడుతూ ఇసకవేస్తే రాలనంత జనం. ఊపిరి బిగబట్టి వింటున్నారు ప్రేక్షకులంతా.

'ముద్దాయి సాగర్ నిర్దోషి అని చెప్పడానికి ఈ ఒకే ఒక్క పాయింటు చాలు.'

జడ్జీతో సహా కోర్టంతా ఊపిరి పీల్చడం మరిచిపోయింది. అందరి చెవులూ నిక్కబొడుచుకొని డిఫెన్స్ లాయర్ వైపే ఉన్నాయి.

ఈ కేసు మొదట్నుంచీ ఇంట్రెస్టింగ్‌గానే ఉంది. పాతికేళ్ళ స్త్రీని మానభంగం చేసి దారుణంగా హత్య చేసాడని సాగర్ పై ఆరోపణ బలమైన సాక్ష్యాధారాలతో.

"నేను నిర్దోషిని, నాకీ హత్యతో సంబంధం లేదు" – ఎన్ని ప్రశ్నలేసినా ముద్దాయి సాగర్ నోటి నుండి అదొక్కటే మాట.

ప్రత్యక్ష సాక్షుల కథనం పకడ్బందీగా ఉంది సాగర్ కెటూ ఉరిశిక్ష తప్పదనుకుంటున్నారంతా. ఇటువంటి సమయంలో, కేసు ముగుస్తున్న సమయంలో డిఫెన్స్ లాయర్ మాటలు పెద్ద సంచలనాన్ని కలిగించాయి కోర్టులో.

అమూల్యకి చెమటలు పోసేసాయి. సాగర్ వైపు చూడానికి భయం వేసింది. తను చేసింది తప్పు కాదు కదా! అతని ప్రాణం నిలబెట్టేందుకు తనకు మిగిలిన ఆయుధం ఇదొక్కటే అదే నా ఆఖరి క్షణంలో తన మెదడులో మెరిసింది.

అంతే! లాయర్ వద్దకి పరిగెత్తింది. ఆయన తెల్లబోయాడు

కానీ సాగర్ నెదుర్కోవడం ఎలా?

ఈ దెబ్బతో సాగర్ నిరపరాధి అని నిరూపించబడక తప్పదు. కానీ సాగర్ మొహం చూడడం ఎలా?

"అమూల్యా! ఇంతకంటె నన్ను ఉరి కంబం ఎక్కనిస్తేనే సంతోషించే వాడినికదా! పరువు పోయాక బ్రతికి ఏం లాభం? ఎంత పని చేసావు అమూల్యా! నీ మాంగల్యం చూసుకున్నావ్ గానీ నా పరువు ఆలోచించలేకపోయావా?" – సాగర్ మొహం కప్పుకుని భోరుమంటున్నట్టు భావన

అందుకే కోర్టులో అతనికేసి చూడలేకపోతోంది.

'కోర్టువారనుమతిస్తే ముఖ్యమైన ఆ పాయింటు చెప్పగలను.

కోర్టు అనుమతించింది.

'హతురాలిని అంటే భావనను ముద్దాయి మానభంగం చేసి చంపినట్టు కదా ఆరోపణ, కాని ముద్దాయి సాగర్ మానభంగం చెయ్యలేదనడానికి ముఖ్యమైన కారణం ...

అందరికీ టెన్షన్ పెరిగిపోతోంది

'ముద్దాయి సాగర్ ఇంపొటెంట్.' సంసార జీవితానికి పనికిరాడు. ముద్దాయి ఫామిలీ డాక్టర్ సాక్షి'

ముద్దాయిపై కేసు పెట్టిన మున్ముందు బృందం కళ్ళు పత్తి కాయల్లా తెరుచుకుపోయాయి. జడ్జిగారు ఊపిరి పీల్చడం మానేసారు.

ప్రేక్షకుల్లో ఒక్క క్షణం – సూది పడితే వినిపించేంత నిశ్శబ్దం. సాగర్ గొంతు నుండి పీలగా వినిపించింది ఎవరికి వినిపించనంత నెమ్మదిగా 'అమూల్యా!' అని.

అమూల్య నిటారుగా అయింది దుఃఖోద్వేగాన్ని ఆపుకోలేకపోయింది కోర్టంతా మరునిమిషం గుసగుసలతో నిండిపోయింది.

అవమానంతో ఎర్రబడిపోయిన ముఖం - సాగర్ ముఖం చూడలేక తల దించుకున్నారు జడ్జి సుందరలాల్.

* * *

'అంకుల్ అయిపోయిందంకుల్! అంతా అయిపోయింది' – రెండు చేతులతో ముఖాన్ని కప్పుకొని రోదిస్తున్న అమూల్య తలపై నిమిరారు సుందరలాల్.

'నా చేతులో నేనే మరింత బిగించాను వారి ఉరి తాటిని.' – కదిలి కదిలి ఏడుస్తోంది అమూల్య సుందరలాల్ కళ్ళు చెమర్చాయి.

'అంకుల్! వారికి ఉరి తప్పదా? నన్ను కూడ చంపెయ్యండి అంకుల్!'

'ఊరుకోమ్మా అమూల్యా! మన చేతుల్లో ఏముంది అంతా దైవలీల. ఆ నాడు డిఫెన్స్ లాయరు మాటలకు నేనూ చకితుడినయ్యాను. సాగర్‌కి అవమానకరమైన విషయమైనా ఒక నిరపరాధి రక్షించబడతాడు కదా అని ఎంతో సంతోషించాను. కాని డాక్టర్ సాక్ష్యం విని ప్రక్కలో బాంబు పేలినట్టయింది.'

'నా కిప్పుడర్థమయింది అంకుల్, హ

ఇంకా పొడుగు ఎదగండి

2"—8"



నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండు. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ, పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని ఎంటి కోర్సు, లేక పుస్తకం పంపలేకటి ఏంతమాత్రం లేదు. వివరములు హిందిలోగాని, తెలుగులోగాని ఉచితం.

**NEW C. T. HOSPITAL**
**806, Mukerjie Nagr, DELHI - 9.**

డా॥ పి. వి. కె. రావ్, B A.

వైద్యవిద్వాన్ వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్



వివాహము కాబోయిందా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్,

/ 3. బి. రోడ్, తెనాలి,

ఫోన్ 700, 1010.

ఆంధ్రపత్రిక దినపత్రికలో

ఆడవాళ్ళకి అన్నీ ఆకర్షణలే వెలువడుతున్నాయి!

మీ గృహాలంకరణకు
కావలసిన
ఫర్నిషింగ్స్, డోర్ కర్టెన్స్
బెడ్ షీట్స్, టవల్స్
కార్ సీట్ కవర్స్
ఆకర్షణీయమైన రంగులలో
అసంఖ్యాకమైన డిజైన్లలో
లభించును.

PHONE: 73708

డెకార్స్

V H R కాంప్లెక్స్
బీసెంట్ రోడ్
విజయవాడ-2.

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!




ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు: ____________

విలాసము: ____________

____________ PIN ____________

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14.

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్ —


# దేవుడా! చట్టానికి కళ్ళియ్యి!

ఈజ్ ఎ రియల్ లవ్వర్ నాకోసం ఎంత త్యాగం చేశాడో తెలిసింది అటువంటి త్యాగమూర్తికి నే నెలాంటి ప్రతిఫలమిచ్చానో చూశారా ?

అమ్మా నాన లక్ష్యం లేకుండా నేం పెళ్ళి చేసుకుంటున్నందుకు అతడు భయపడ లేదు. కానీ ఇప్పుడు సాగర్ మొహం ఎలా చూడను అంకుల్ ?

మా పెళ్ళయి అయిదేళ్ళయింది, పిల్లలంటే నాకు విపరీతమైన ఇష్టం, కానీ సాగర్ కదేం పట్టలేదు తిరిగేః తన తమ్ముళ్ళను చెల్లెళ్ళను చూసి 'వీళ్ళే మన పిల్లలు' అనే వాడు, నీ కంతగా సరదా తీరకపోతే 'అనాధా శ్రమాల్లో బోలెడు పిల్లలు, ఎవరినైనా పెంచుకుందామనేవాడు !

'ఊరివాళ్ళ పిల్లలు మన పిల్లలెలాగవు తారు ? పదండి డాక్టర్ దగ్గరకి వెడదాం' అనేదాన్ని.

'అంటే నా మీద నమ్మకం లేదా'- కోపం వచ్చేది సాగర్‌కి

అతని కోపానికి భయం వేసినా పిల్లలమీద నాకుగల మమకారం నన్నూరుకోనివ్వలేదు. సాగర్ కిష్టం లేకపోయినా డాక్టర్‌ని సంప్ర దించి తీరాలని పట్టుబట్టాను. కానీ నాకేం తెలుసు అతని మరణానికి అప్పటి మంచే విత్తనం వేశానని ?

నల్లబడిపోయిన మొహంతో అవమానాన్ని దిగమింగుతూ నా చేతిలో రిపోర్టు - డాక్టర్ రిపోర్టు ఉంచాడు సాగర్

నాకు కళ్ళు చీకటు కమ్మాయి, మూడు గంటల వరకూ స్పృహ రాలేదు నాకు.

'ఆక్సిడెంట్‌లో వెన్నెముక దెబ్బతిన్న సాగర్‌కి...'

'అంతే నాకు ప్రపంచం లేదు, బిడ్డల మీద నాకున్న మమకారం, కోరిక నాలోనే అణగారి పోయాయి అలా.

సాగర్ నా కెందుకా దూరంగా ఉంటు న్నాడో అర్థం చేసుకున్నాను. నాగార్జున సాగర్‌కి వెళ్తూ ఇద్దరం ఆక్సిడెంట్‌కి గురయ్యాం. భగవంతుడంతకన్న నా ప్రాణం తీసుకుంటే పోయేది. జీవితాంతం గొడ్రాలుగా బతకమని నా నుదుట వ్రాసాడు' అనుకున్నానే గాని ఆ రాతకు నేనే కారకురాలినని ఆ నాడు

# దేవుడా! చట్టానికికళ్లియ్యి!

తెలియలేదు. మాతృత్వానికి నోచుకోని జీవితమొక శాపం!

సాగరెంత ప్రేమగా చూసినా నాలో నాకే తెలియని ఏదో వెలితి ఏర్పడింది 'మోడులా ఎందుకిలా బ్రతకాలో అర్థం కాలేదు. 'భగవంతుడు సాగర్‌కి వేసిన శిక్షను నాకే వేస్తే హాయిగా సాగర్‌ను మరో పెళ్ళికి ఒప్పించి కనీసం అతనయినా జీవితంలో సుఖపడేలా చేద్దును'అనుకున్నాను విన్నిసార్లో? కాని అతని త్యాగం గుర్తించలేక పోయాను.' —హృదయ విదారకంగా ఉంది ఆ ఏడుపు!

* * *

తల దించుకున్నాడు సాగర్

దయగా చూశారు సుందరలాల్, ఆయన హృదయం ఆర్ద్రమైపోయింది. తను న్యాయానికి చట్టానికి తల అమ్ముకున్న వాడు.

'అమూల్య ఆ రోజు కోర్టులో అలా ... నేను కలలో కూడ ఊహించలేదు సర్! అవమానంతో అక్కడే ప్రాణం పోయినట్లు యింది. ఆమెపై విపరీతమైన కోపం వచ్చింది, కాని వెంటనే విపరీతమైన జాలి కలిగింది. నా మట్టూ బిగుసుకున్న ఉచ్చు నుంచి నన్నెవరూ రక్షించలేరని తెలుసు. నే నెటూ తప్పించుకు పోలేనంతగా బిగించాడు మునసబు. పగబట్టిన త్రాచు వాడు మా దురదృష్టం ఇంకా వెంటాడుతుండ బట్టే ఆ ఊరు వెళ్ళాం, ప్రతి విషయంలోను చుక్కెదురే మునసబుకీ నాకూ, డబ్బుతో లొంగదియ్యాలనుకున్నాడు నన్ను. అతను చేసిన అన్యాయాలకు అంతులేదు. ఎందరో కన్నెపిల్లల జీవితాలు కాలరాసాడు. ఎందరి పొలాలో తన ఆస్తిలో కలుపుకున్నాడు అన్యాయంగా. ఎదిరించిన వాళ్ళ ప్రాణాలు నిర్దాక్షిణ్యంగా గాలిలో కలిపాడు.

కాలసర్పం వంటి వాడని శ్రేయోభిలాషులు చెప్తున్నా నా యువక రక్తం ఊరుకోలేదు. అడుగడుగునా నా సవాల్ భరించలేక పోయాడు. చివరికి ఎలక్షన్లలో ఆ ఊరి యువజన సంఘం నాకు మద్దతు నివ్వేసరికి నన్ను కాలయముడి కర్పించదల్చుకున్నాడు.

కాని అతడు పన్నిన ఉచ్చులో ఇంతగా చిక్కుకు పోతాననుకోలేదు. నా వాళ్లే నాకు వ్యతిరేక సాక్షులవుతారనుకోలేదు.

భావన—అన్నం పున్నెం ఎరుగని అమాయకురాలు—వాడు, ఆ నీచుడికి బలయిపోయిందనే నా బాధ, భావనకి నాకూ పరిచయం ఉంది తప్పితే అంతకుమించి మా కిద్దరికీ ఎలాంటి సంబంధం లేదు.

'అమూల్య ... నాకు పనికి రాకపోయినా నే నంత నీచుడిని కాదు సర్. కాని నా కొక్కటే బాధగా ఉంది. కాని ... నేనే రహస్యమయితే అమూల్యకు జీవితాంతం తెలియకూడ దనుకున్నానో అది ఇంత ఘోరంగా ... మాట పెగలలేదు సాగర్‌కి. గద్గదమై పోయింది కంఠం.

అమూల్యని నే నెంతగా ప్రేమించానో ఎవరికీ తెలియదు. కాని అమూల్య కూడ నన్నెంత గాఢంగా ఆరాధిస్తోందో నాకు తెలిసింది ఆ నాడు కోర్టులోనే. నా ప్రాణం కోసం నా సాహచర్యం కోసం తన పరువును కూడా త్యాగం చేస్తున్నానని ఆ నాడు గుర్తించి ఉండదు!

'సాగర్! అమూల్యకి అబద్ధం ఎందుకు చెప్పావు?— అదే నువ్వు సంసారానికి పనికి రావని...' ఆ పైన మాటాడలేక పోయారు జడ్జిగారు.

ఒక్క క్షణం జవాబివ్వలేదు సాగర్.

''అమూల్యకోసమే సర్, ఆమె నా ప్రాణం. ఆమె మనసుకి కష్టం కలిగితే నేను భరించలేను. కాని పిల్లల కోసం అమూల్యపడే తాపత్రయం చూస్తే నిజం నా నోటి వెంబడి ఎప్పుడు వచ్చేస్తుందోనని ఇంటికి రాకుండా తప్పించుకున్న రోజులున్నాయి. కాని 'డాక్టర్ దగ్గరకి వెళదాం' అనే అమూల్యని ఎన్నాళ్ళు ఆపగలను కాని డాక్టర్ దగ్గరకెళ్తే నిజం తెలిసి అమూల్య తట్టుకోగలదా?''

'ఏమిటా నిజం?'

'నాగార్జున సాగర్ ఆక్సిడెంట్‌లో దెబ్బ తిన్నది అమూల్య గర్భకోశం సర్'

స్థాణువైపోయారు జడ్జిగారు.

'అవును సర్! ఆమె గర్భవతి కాకూడదన్న విషయం తెలిసి నే నెంతో క్రుంగిపోయాను. కాని ... అమూల్య బలవంతంతో డాక్టర్ దగ్గరకెళ్తే ...' ఆమె తట్టుకోలేదు నాకు తెలుసు.

అందుకే ఆమెకి శాశ్వతంగా నిజం తెలియకుండా ఉండేందుకు దొంగ రిపోర్టు సృష్టించాను. అమూల్య పరిస్థితి, మనస్థితి తెలిసికున్న డాక్టర్ అంగీకరించారు అప్పట్లో.

మొన్న కోర్టులో ఆమె చెప్పింది అదే, కాని ...

కన్నీరు ఆగలేదు సుందరలాల్ గారికి.

'సాగర్! అపూర్వమైన జంట బాబూ మీ యిద్దరిదీ. భగవంతుడే పక్షపాతంతో ఓర్వలేకపోతున్నాడు. నిజంగా మీ కన్యాయమే జరుగుతోంది. అమూల్యకీ సంగతి, ఈ


హిప్నాటిజం స్వయంగాగాని, పోస్టుద్వారాగాని నేర్చుకోండి

ప్రతీ మనిషికీ మనస్సుయొక్క లోతులలో ఒక అద్భుతమైన శక్తి దాగి వుంది. హిప్నాటిజం ఈ శక్తిని బయటకు తీసుకువస్తుంది. నిన్ను నువ్వు గొప్పవాడివి చేసుకోడానికీ, పదిమందిని బాగుచేయడానికీ వుపకరించే శాస్త్రం హిప్నాటిజం. హిప్నాటిజంతో వినోద ప్రదర్శనలు ఇవ్వవచ్చు. వ్యాధులను నయం చేయవచ్చు బాబాలు, యోగులు, ఆచార్యులు, మహర్షులు — వీరందరినీ మించి అద్భుతాలు చేసి చూపించవచ్చు. దేశ విదేశాలలో కీర్తి, ధనం, కృతజ్ఞత సంపాదించవచ్చు.

హైదరాబాద్‌లో ప్రాక్టికల్ హిప్నాటిజం ట్రెయినింగ్ క్లాసులు జరుగుతున్నాయి; స్త్రీలకు వేరుగా ప్రత్యేకమైన క్లాసులు వున్నాయి. హైదరాబాద్‌లో వున్నవారు స్వయంగా వచ్చి నేర్చుకోండి. ఇతరులు పోస్టుద్వారా నేర్చుకోవచ్చు.

పోస్టు ద్వారా వివరములకు రు. 5/- లు M.O. చేయండి.

డాక్టర్ వానూస్ హోమియోపతీ & హిప్నో థెరాపీ హాస్పిటల్,

3-4-428/B మాడపాటి గర్ల్స్ స్కూలు ప్రక్క, నారాయణగూడ, హైదరాబాద్—500 029.

నిజం తెలిస్తే, ఆ నాడు కోర్టులో నిష్ప్రయోజనమైన ఆ విషయం చెప్పేదే కాదు.'

'తను సంతానానికి అర్హురాలను కానని తెలిస్తే నాకు మరో పెళ్ళి చేస్తుందని భయపడ్డాను. కాని ఇంత త్వరలో మృత్యువుతో నా పెళ్ళి...'

ముఖం చూపించలేక వెనుదిరిగారు జడ్జిగారు.

*　　*　　*

'అంకుల్! మీ చట్టం ఈ త్యాగశీలిని రక్షించలేదా?'

సిగ్గుతో తల దించుకున్నారు సుందరలాల్.

'లేదమ్మా! చట్టానికి చెవులేగాని కళ్ళు లేవు. అన్ని సాక్ష్యాలూ అతనికి వ్యతిరేకంగా వున్నాయి. పైగా మొన్న డిఫెన్సు లాయర్, డాక్టర్ చెప్పిన విషయాలవల్ల భార్యకి తెలియకుండా భావనతో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు మరీ ఋజువయింది. పైగా అంత క్రూరమైన హత్య నేనెప్పుడూ వినలేదు.'

'అంకుల్! మీ చట్టంవల్ల అమాయకుల ప్రాణాలు ఇలా బలి కావల్సిందేనా? నాన్నగారి స్నేహితుడిగా నాకీ సాయం...'

సమాధానం చెప్పలేనట్లు ముఖం తిప్పుకున్నారు జడ్జిగారు. 'ఒక నిరపరాధిని హత్య చేస్తున్న చట్టానికి శిక్ష నేను వేస్తానంకుల్!'

*　　*　　*

జైలులో తెల్లారింది. సాగర్ బ్రతుకు కూడా తెల్లారబోతోంది మరో గంటలో.

'ఉద్దేశపూర్వకంగా దారుణమైన పగతో భావనను క్రూరంగా హత్య చేసిన కారణంగా ముద్దాయి సాగర్‌కి సెక్షన్ 302 ఐ.పి.సి. ప్రకారం ఉరిశిక్ష విధించడమైనది.'— జడ్జిగారి తీర్పు చెవిలో గింగురుమంటోంది. అమూల్య కోర్టులోనే స్పృహ తప్పి పడిపోయింది.

కోర్టంతా గోల గోలయిపోయింది.

వైరాగ్యంగా నవ్వుకున్నాడు సాగర్.

నిన్న సాయంత్రం అమూల్యని పట్టలేక పోయాడు. జన్మ జన్మలకీ వియోగం భరించలేని వారిలా చేతులు పట్టుకునే కూర్చున్నారు జైలర్ హెచ్చరించేదాకా.

'అంకుల్‌కి కూడా దయలేకపోయిందండీ'—అమూల్య నోటికి చెయ్యి అడ్డు పెట్టాడు.

'తప్పు అమూల్యా! ఆయన దోషం ఏమీ లేదు. చట్టానికి అమ్ముడుపోయినవాడాయన. ఆ స్థానంలో మరెవరున్నా ఆఖరికి నా తండ్రి వున్నా చేయగలిగిందేం లేదు. కాని నా కొక్కటే తృప్తి. మన డాక్టర్ అబద్ధం చెప్పలేదు'

'కాని అతను నేను కలిసినప్పుడు...'

'అమూల్యా! మనస్తత్వాన్ని కలుసుకున్న మరో గంటకే నన్నిక్కడ కలిసాడు. నా ఇష్టంమీదే కోర్టులో నిజం చెప్పాడు.'

'ఆ!..'

'టైమయిపోయింది, మీరింక వెళ్ళాలి'— జైలర్ హెచ్చరికతో ఆఖరి వీడ్కోలు చెప్పింది అమూల్య. నోటితో చెప్పలేని ఎన్నో భావాలు ఆ యిద్దరి కళ్ళల్లో— ఊహకందని భావాలు.

*　　*　　*

'మిస్టర్ సాగర్!' — ఎదురుగా జైలు సూపరింటెండెంట్, ఆర్. ఎమ్. ఓ.

'బ్లాక్ వారంట్ వినండి'

ఏలాంటి భావోద్వేగం లేదు సాగర్ ముఖంలో. మౌనంగా— 'మీ తుది కోరిక ఏమిటి?' అడిగారు మేజిస్ట్రేట్.

'నా బంధువులెవరినీ చివరికి భార్యను కూడ ఉరి ప్రదేశానికి అనుమతించకండి.'

నల్లని దుస్తులు! నల్లని ఉరికంబం! మృత్యువు నలుపు! చీకటి నలుపు! పాపం నలుపు! పాపిగా పరిగణింపబడే అపరాధికి నల్లని దుస్తులు.

కొయ్య వేదికనెక్కి వెళ్ళగానే ముఖంపై నల్లని గుడ్డ. అంతా చీకటి.

ఉదయ కిరణాలు లోకానికి పంచుతున్న కర్మసాక్షి సాక్షిగా జీవితానికి కారు చీకటు. జైలు సూపరింటెండెంట్ ఆదేశం అక్షరాలా అమలు జరిగింది ఆ క్షణాన — లైసెన్స్‌డ్ మర్డర్!

ఉరికంబం భోరున విలపించింది పుణ్యాత్ముని మొయ్యలేక. మరో గంటకు మృత్యుబావినుండి బయటకు తీసిన సాగర్ చేతిలో నలిగిపోయిన చేతిలో అక్షరాలు చదివాడు జైలు ఆర్. ఎం. ఓ. "దేవుడా చట్టానికి కళ్ళియ్యి."

*　　*　　*

సరిగ్గా అదే క్షణాన, "వదినా! త్వరగా లే వదినా! మనం జైలుకి వెళ్ళాలి అన్నయ్యని మరి చూడలేం" భోరున ఏడుస్తున్న మరిది రవి, మిగిలిన వాళ్ళు కిటికీలోంచి చూసి కెవ్వున అరిచారు 'వదినా' అంటూ. లోపల ఏ స్వార్థమూ లేకుండా ఎవరూ విధించని శిక్షను తనకు తానే విధించుకుంది అమూల్య. దూలానికి నిర్జీవంగా వేలాడుతూ— తన పసుపు తాడుకి అన్యాయంగా ఉరిత్రాడు బిగించిన చట్టాన్ని నిరసిస్తున్నట్లు!

